రాగం :　　తాళం :　　గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు　　సంగీతం : కె. రామాచారి

# 15. మురిసి

**ప॥** మురిసి ఎగరాలి, మా మువ్వన్నె జెండా
జాతీయ గీతికను జనవాణి పాడగా ॥ మురిసి ॥

**చ॥1** ఇతిహాస మెరిగించి గత కీర్తి తలపించి
తన ఎదను దాల్చిన ధర్మచక్రము చూపి
సహజీవనము నేర్పి సంఘర్షణల నార్పి ॥ మురిసి ॥

**చ॥2** మూడు రఁగులు విరియ ముచ్చటగ విచ్చుకొని
స్వారాజ్య గణతంత్ర సౌభాగ్య చిహ్నమై
చిరుగాలి తరగలో విరుల నెత్తావిలా ॥ మురిసి ॥

**చ॥3** అభ్యుదయ మార్గాన హాయిగా నడిపించి
హితమునే కాంక్షించి హింసనే గర్హించి
అందరికి తన ప్రేమ నందించు తల్లిలా ॥ మురిసి ॥

LITTLE MUSICIANS ACADEMY